ఎంపీ లింగమనేని కుమారుడి కేసులో

దర్యాప్తు వేగవంతం

- వాహన పత్రాలు, కారు సన్నద్ధతపై విచారణ
- మరోసారి విచారణకు రావాలని నోటీసులు



హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైంబ్యూరో: స్థానిక సైబరాబాద్ ప్రాంతంలో ఇనార్బిట్ మాల్ ఉద్యోగిని భారతి మృతి కేసులో పోలీసుల శరవేగంగా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో ఏపీకి చెందిన ఎంపీ లింగమనేని కుమారుడు సంజూష్ మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. అయితే శుక్రవారం నాటి విచారణకు సంజూష్ హాజరు కాకపోవడంతో అతనిపై ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే అంశంపై అధికారులు సమీక్షిస్తున్నారు. మరోవైపు సంజూష్ పాత్రపై స్పష్టత రావాల్సి ఉండటంతో అతని స్టేట్‌మెంట్ ఈ కేసు దర్యాప్తులో అత్యంత కీలకమని పోలీసులు చెబుతున్నారు.

సంజూష్ కారు నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ చేపడుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు సంజూష్‌ను అదుపులోకి తీసుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షతో పాటు డ్రగ్ టెస్టులు నిర్వహించామని, తాజాగా ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, కారు వేగం, డ్రైవింగ్ తీరుతోపాటు ఇతర అంశాలపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొంటున్నారు. ఈనేప థ్యంలో కారు ప్రమాద సమయంలో వాహనం పరిస్థితి, డ్రైవింగ్‌కు సంబంధించిన అంశాలతోపాటు అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

జనసేన అధికార ప్రతినిధిగా గడల



హైదరాబాద్,ఆంధ్రప్రభ: జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తెలంగాణ రాష్ట్ర మాజీ హెల్త్ డైరెక్టర్, పార్టీ నాయకులు డా. గడల శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ నాయకత్వం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ నియామకంపై స్పందించిన ఆయన.. తనపై నమ్మకంతో ఈ కీలకమైన బాధ్యతను అప్పగించిన జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు డా. గడల శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గడల శ్రీనివాసరావు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలోని ప్రజల సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకొస్తూ పార్టీకి, ప్రజలకు మధ్య బలమైన వారధిలా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, పార్టీ సీనియర్ నాయకత్వానికి, అలాగే తనకు నిరంతరం అండగా నిలుస్తున్న జనసైనికులు, వీర మహిళలు, పార్టీ శ్రేణులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆగస్టు భయంతోనే సీఎం పర్యటన రద్దు

బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దు వెనుక రాజకీయం ఉందని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆగస్టు నెలకు ఒక ప్రత్యేకత ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలోని 20 నుంచి 30 మంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా భేటీ కాబోతున్నారని, ఆ విషయం ఇంటెలిజెన్స్ సమాచారం ద్వారా తెలుసుకునే రేవంత్‌రెడ్డి తన అమెరికా టూర్‌ను రద్దు చేసుకున్నారని ఆరోపించారు.

- హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లోకి
- నూతన ఎక్సైజ్ పాలసీతో కర్ణాటకలో తగ్గిన మద్యం ధరలు
- ఇదే అదనుగా తెలంగాణలోకి భారీగా అక్రమ మద్యం
- తాజాగా అమీర్‌పేటలో పట్టుబడిన కర్ణాటక మద్యం..!

తెలంగాణలో కర్ణాటక మద్యం!



హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణలోకి పొరుగున ఉన్న కర్ణాటక నుండి అక్రమ మద్యం పోటెత్తుతోంది. కర్ణాటకలో కొత్త ఎక్సైజ్ పాలసీ కారణంగా అక్కడ మద్యం ధరలు తగ్గడంతో తెలంగాణలోకి అక్రమంగా మద్యం రవాణా అవుతోంది. కర్ణాటక నుండి నుంచి తెలంగాణ సరిహద్దులకు అటు నుండి హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాలకు పెద్ద ఎత్తున మద్యం తరలుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇటీవల హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాలకు కర్ణాటక మద్యం తరలిస్తుండగా పట్టుబడుతున్న కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ పరిసరాల్లో కర్ణాటకకు చెందిన ప్రీమియం, డిఫెన్స్ మద్యం బాటిళ్లను అక్రమ రవాణా చేస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ధరల వ్యత్యాసమే కారణమా..?

కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నూతన పన్ను విధానం వల్ల అక్కడ బీర్లు, ప్రీమియం విస్కీ ధరలు భారీగా తగ్గాయి. ధరలు తక్కువగా ఉండటంతో కర్ణాటక మద్యం, డిఫెన్స్ స్టాక్‌ను తెలంగాణ సరిహద్దు గ్రామాలు, నగరాలకు అక్ర మంగా తరలించి అధిక లాభాలకు విక్రయిస్తున్నారు. తాజా గా హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ ప్రాంతంలో అనధికా రికంగా తరలిస్తున్న రూ.1.5 లక్షల విలువైన 55 కర్ణాటక మద్యం బాటిళ్లను పోలీసులు పట్టుకుని నిందితులను అరెస్టు చేశారు.

కర్ణాటక లిక్కర్ దందా.. అమీర్‌పేట్‌లో తీగలాగితే కదిలిన డొంక!...

అక్రమంగా పొరుగు రాష్ట్రాల నుంచి మద్యాన్ని తర లిస్తూ సొమ్ము చేసుకుంటున్న ముఠాల ఆట కట్టించేందుకు హైదరాబాద్ పోలీసులు నిఘా తీవ్రం చేశారు. ఈ క్రమంలోనే అమీర్‌పేట్ పరిధిలో వెలుగు చూసిన కర్ణాటక లిక్కర్ వ్యవ హారం ఇప్పుడు కలకలం రేపు తోంది. ఎస్‌ఆర్‌నగర్‌లో ఓ చిన్న అనుమానంతోమొదలైన తనిఖీ, చివరకు భారీ అక్రమ మద్య నిల్వల గుట్టు రట్టు చేయడానికి దారితీసింది.

ఎస్‌ఆర్‌నగర్‌ప్రాంతంలో అమీర్ పేట్ పోలీసులు సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా, ఓ వ్యక్తి ప్రవర్తన పోలీసులకు అనుమానాస్పదంగా అనిపించింది. వెంటనే అత డిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద కర్ణాటకకు చెందిన 4 ప్రీమియం లిక్కర్ సీసాలు లభ్యమ య్యాయి. తెలంగాణలో నిషేధిం చిన, పన్ను (నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్) చెల్లించని మద్యం బాటిళ్లు లభించడంతో పోలీ సులు అతడిని తమదైనశైలిలో విచారించారు. సదరు నిందితుడు ఇచ్చిన పక్కా సమా చారంతో పోలీసులు వెం టనే రంగంలోకి దిగారు. ప్రధాన నిందితుడైన గోవర్ధన్‌రెడ్డి ఇంట్లో హఠాత్తుగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏకంగా మరో 51 ప్రీమియం మద్యం బాటిళ్లు బయట పడ్డా యి. మొత్తం కలిపి 55 ప్రీమియం లిక్కర్ సీసాలను పోలీ సు లు స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని అధికా రులు అంచనా వేశారు.పోలీసుల ప్రాథమిక విచారణలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. కర్ణాటకలో మద్యం ధరలు ఇక్కడ కంటే కాస్త తక్కువగా ఉండటాన్ని నిందితులు ఆసరాగా చేసుకున్నారు. కర్ణాటక నుంచి తక్కువ ధరకే ప్రీమియం లిక్కర్‌ను రాష్ట్రంలోకి రవాణా చేస్తూ, హైదరాబాద్‌లో మద్యం ప్రియులకు, పరిచయ స్తులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతోనే ఈ దందా నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

పక్క రాష్ట్రాల నుంచి అనుమతి లేకుండా అక్రమంగా మద్యాన్ని నగరంలోకి తీసుకు వచ్చినా, నిల్వ చేసినా, విక్రయించినా చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని అమీర్‌పేట్ పోలీసులు హెచ్చరించారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందో తెలుసుకునేందుకు దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ, కర్ణాటక ఎక్సైజ్ శాఖలు ఇరు రాష్ట్రాల మధ్య సరిహద్దు అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

వివేక హత్య కుట్రలో రూ.40 కోట్ల డీల్

- తెలుగు రాష్ట్రాలలో ఏడుచోట్ల ఈడీ తనిఖీలు
- ఎంపీ అవినాష్ ఇంట్లో రూ.24 లక్షలు స్వాధీనం
- ఈడీ కీలక ప్రకటన

హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైం బ్యూరో ఃమాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కీలక ప్రకటన విడుదల చేసింది. 2019 మార్చి 15న పులివెందులలోని స్వగృహంలో జరిగిన వివేక హత్య కేసుపై ఇప్పటికే సీబీఐ దర్యాప్తు చేస్తూ, నిందితులపై మూడు ఛార్జ్‌షీట్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ఛార్జ్‌షీట్ల ఆధారంగా ఈడీ ఆర్థిక నేరాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో ఈడీ బృందాలు హైదరాబాద్, కడప పరిధిలోని ఏడు ప్రాంతాల్లోని ఏకకాలంలో నిందితుల నివాసాల్లో తనిఖీలు నిర్వహించి కీలక ఆధారాలు సేకరించాయి.

వివేక హత్య కుట్రలో భాగంగా రూ.40 కోట్ల మేర ఆర్థిక లావాదేవీల డీల్ జరిగినట్లు అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో స్వాధీనం చేసుకున్న నగదు, ఆభరణాలతో పాటు నిందితులు సునీల్ యాదవ్, గంగిరెడ్డి మధ్య జరిగిన ఆర్థిక మార్పిడి వివరాలను పరిశీలిస్తోంది. తాజాగా జరిపిన సోదాల్లో కీలకమైన నేరపూరిత ఆధారాలు, డిజిటల్ పరికరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

అవినాష్ రెడ్డి నివాసంలో నగదు స్వాధీనం

ఎంపీ అవినాష్ రెడ్డికి చెందిన నివాసంలో లెక్కల్లో లేని రూ.24 లక్షల నగదుతోపాటు రెండు బ్యాంక్ లాకర్ తాళాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ ప్రకటించింది. హత్యానంతరం జరిగిన అక్రమ ఆర్థిక లావాదేవీలు, డిజిటల్ రికార్డులనుక్షుణ్ణంగా విశ్లేషిస్తూ దర్యాప్తును వేగవంతం చేస్తున్నట్లుస్పష్టం చేసింది. అదేవిధంగా హైదరాబాద్, కడప జిల్లాల్లోని ఏడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిన సోదాల్లో వివేక హత్య కుట్రకు సంబంధించిన కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. తాజాగా జరిపిన సోదాల్లో లభించిన కీలక డాక్యుమెంట్లు, డిజిటల్ పరికరాలను తదుపరి దర్యాప్తులో పరిశీలించనున్నట్లు ఈడీ పేర్కొంది.

తెలంగాణ ప్రభుత్వము
కోరుట్ల మునిసిపాలిటీ
బిడ్డరు నోటీసు

ఎ.ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం: 1) ఎన్‌ఐటి నెం.ఇ1/బిడ్డరు/791/2026, తేదీ:21-08-2026, 2) పనుల సంఖ్య: - 6 నెం.లు, 3) మొత్తం ఇసిపి: రూ. 16,30,000/-, 4) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ: 22-08-2026, ఉ॥ 11.00 గం॥లు, 5) బిడ్లు సమర్పించుటకు చివరి తేదీ: 28-08-2026, సా॥4.00 గం॥లు. 6) బిడ్ తెరుచు తేది & సమయం: తేదీ: 28-08-2026, సా॥ 4.30 గం॥ల నుండి. తదుపరి వివరాల కొరకు సంప్రదించండి: 9849922177 మరియు http://tender.eprocurement.gov.in పై చూడగలరు.
సం/- కమిషనర్, కోరుట్ల మున్సిపాలిటీ
DIPR Ro.No.8418-PP/CL/Advt/2026-27, Dt: 21.08.2026

రిజిస్ట్రేషన్ లేని వెంచర్‌లో ప్లాట్ల విక్రయాలు

- రూ.42.20 లక్షలు వాపస్ చేయాలన్న రెరా
- వెంచర్ రిజిస్ట్రేషన్ పూర్తయ్యే వరకు మార్కెటింగ్‌పై నిషేధం
- త్రిశక్తి హోమ్స్, జనచైతన్య హౌసింగ్‌పై చర్యలకు ఆదేశాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ:రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు రిజిస్ట్రేషన్ లేకుండానే ప్లాట్లను విక్రయించడంతోపాటు, రెరా అనుమతులు ఉన్నాయంటూ ప్రచారం చేసిన వ్యవహారం లో తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీజీ రెరా) కీలక ఆదేశాలు జారీ చేసింది. సాయి బాలాజీ వెంచర్ పేరుతో అభివృద్ధి చేసిన ప్రాజెక్టును శ్రీరుగ్వేద బృందావనం హిల్స్ పేరుతో మార్కెటింగ్ చేసినప్పటికీ రెండూ ఒకే ప్రాజెక్టుగా పరిగణించాలని స్పష్టం చేసింది. ప్రాజెక్టులోని రెండు ప్లాట్లకు సంబంధించి చెల్లించిన మొత్తంలో మిగిలిన రూ.42.20 లక్షలను ఫిర్యాదుదారులకు తిరిగి చెల్లించాలని త్రిశక్తి హోమ్స్‌కన్సల్టెన్సీని రెరా ఆదేశించింది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం బాచుపల్లి, నేదునూరు గ్రామాల పరిధిలోని ప్లాట్లు 229, 230 కొనుగోలుకు మొత్తం రూ.52,20,479 చెల్లించినట్లుగా వి. ప్రవీణ్ కృష్ణ వి. మంజుల ప్రవీణ్ కృష్ణలు రెరాకు 2024లో చేసిన ఫిర్యాదుపై రెరా తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

రిజిస్ట్రేషన్ లేకుండా అమ్మకాలు.. ఉల్లంఘనే

సంబంధిత రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకు హెచ్‌ఎండీఏ లేఅవుట్ అనుమతి ఉన్నప్పటికీ, రెరా చట్టంలోని సెక్షన్-3 ప్రకారం ప్రాజెక్టు రిజిస్ట్రేషన్ లేకుండా ప్లాట్లను ప్రచారం చేయడం, బుక్ చేయడం, విక్రయించడం ఉల్లంఘన కిందకే వస్తోందని రెరా పేర్కొంది. భూమి యజమాని, డెవలపర్‌గా ఉన్న జనచైతన్య హౌసింగ్, రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా ఉన్న త్రిశక్తి హోమ్స్‌లు రెరా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ సమర్పించక పోవడం నిబంధనలు ఉల్లంఘించినట్టుగా రెరా గుర్తిం చింది. ప్రాజెక్టు రిజిస్ట్రేషన్ పూర్తయ్యే వరకు ప్లాట్ల అమ్మకాలు, బుకింగ్స్, మార్కెటింగ్, ప్రకటనలు, కొనుగోలు దారులను ఆహ్వానించడం వంటి కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని రెరా ఆదేశించింది. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా తదితర ఏ మాధ్యమంలోనూ ప్రచారం చేయరాదని స్పష్టం చేసింది. ప్రాజెక్టు రిజిస్ట్రేషన్‌కు అవసరమైన చర్యలు జనచైతన్య హౌసింగ్, త్రిశక్తి హోమ్స్ చేపట్టాలని ఆదేశించింది. రెరా రిజిస్ట్రేషన్ లేకుండా వెంచర్ ను విక్రయించడం, రెరా నంబర్‌ను చూపిస్తూ అనుమతులు ఉన్నట్లుగా ప్రచారం చేయడం చట్ట విరుద్ధమని ఉత్తర్వులో స్పష్టం చేసింది. ఈ మేరకు జనచైతన్య హౌసింగ్, త్రిశక్తి హోమ్స్‌పై పెనాల్టీ విధించేందుకు చర్యలు ప్రారంభించాలని, ఆదేశాలను పాటించకుంటే చట్ట ప్రకారం మరిన్ని పెనాల్టీ చర్యలు ఉంటాయని హెచ్చరించింది.

రూ.42.20 లక్షలు తిరిగి చెల్లించాలని..

ఫిర్యాదుదారులు 2022 మేలో వెంచర్ నిర్వాహకులను సంప్రదించగా.. ప్రాజెక్టుకు హెచ్‌ఎండీఏ, రెరా అనుమతులు ఉన్నాయని ప్రచారం చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్లాట్ల కొనుగోలుకు సంబంధించి మొత్తం రూ.52.20 లక్షలు చెల్లించారు. ఇప్పటికే రూ.10 లక్షలు తిరిగి చెల్లించగా, మిగిలిన రూ.42.20 లక్షలు బకాయిగా ఉన్నట్లు రెరా గుర్తించింది. ఫిర్యాదుదారులు సంవత్సరానికి 36 శాతం వడ్డీతో మొత్తం రూ.84.01 లక్షలు చెల్లించాలని కోరగా, 36 శాతం వడ్డీకి ఒప్పందపరమైన లేదా చట్టపరమైన ఆధారం ఫిర్యాదుదారులు చూపకపోవడంతో ఆ డిమాండ్‌ను తిరస్కరించింది. తిరిగి చెల్లించాల్సిన రూ.42.20 లక్షలపై నిబంధనల ప్రకారం ఎస్‌బీఐ అత్యధిక ఎంసీఎల్ఆర్‌తో పాటు 2 శాతం వడ్డీని 2022 జూన్ 7వ తేదీ నుంచి వాస్తవంగా డబ్బు చెల్లించే తేదీ వరకు చెల్లించాలని ఆదేశించింది.

MANAPPURAM FINANCE LTD.
CIN : L65910KL1992PLC006623
Registered Office: W - 4/ 638A, Manappuram House, P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

వేలం నోటీసు

ప్రజలకు సాధారణంగా మరియు తనఖాపెట్టినవాళ్ళకు ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ కింద తెలియజేయబడిన అకౌంట్‌లలో తాకట్టుపెట్టిన బంగారం ఆభరణాలకు 16.09.2026 న ఈ క్రింద ఇవ్వబడిన మా శాఖల యందు ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించాలని ప్రతిపాదించడమైనది. రిజిస్టర్డ్ లేఖల ద్వారా కోరినప్పటికీ రుణం చెల్లించడంలో విఫలమైన కస్టమర్‌లకు చెందిన బంగారం ఆభరణాలను మేము వేలంవేస్తున్నాము. వేలంవేయని వస్తువులను మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేదిక లేదా తేదీలో (ఏదైనా ఉంటే) మార్పులు ఉంటే మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే వేలం కేంద్రంలో మరియు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుంది.

తాకట్టుల జాబితా:

భూపాలపల్లి, 0133960720000546, 0092, 0105, 0106, 0491, 0596, 0534, 0538, 0539, 0540, 0543, 0580, బస్టాండు రోడ్డు- జనగాం, 0123960810038726, జనగాం, 0120150710035654, కరీంనగర్, కోర్టు ఏరియా, కరీంనగర్, 0117020710101131, 1191, 1223, 0526, 0190, హాస్పిటల్ రోడ్డు, కరీంనగర్, 0124050710057541, హుస్నాబాద్ బస్టాండు, 0102590720000246, జమ్మికుంట, 0102680810078803, జ్యువెలర్స్ బ్లాట్, 0114060710103180, 0670, కరీంనగర్, గాంధీ రోడ్డు, 0116130710067175, 7205, 6901, కోతి రాంపూర్, 0109430710063762, మంకమ్మతోట, 0109590710096239, వెంట్‌పల్లి, 0103000710082976, 3121, 2675, 0188, ఖమ్మం, ఖమ్మం, 0123120710079869, వంధిర, 0116120820000362, వంణుగూరు, 0117110820000444, పాల్వంచ, 0117160810073007, 0419, 0420, 0422, అశ్వారావుపేట, 0116290820000247, కొత్తగూడెం పోస్టాఫీసు, 0113480710081803, 0365, 1467, 1518, 1892, 0356, 0370, ఇల్లెందు, 0113290720000386, మహబూబాబాద్, తొర్రూరు, 0116580710080757, 0774, 0793, 0825, 0522, 0923, 1025, 0313, 0318, 0338, కల్యాణ్ నగర్, గోదావరిఖని, 0128080710054814, మార్కండేయ కాలనీ, కరీంనగర్, 0125150720000695, పెద్దపల్లి, కరీంనగర్, 0120520720000280, హుస్నాబాద్, 0116090820000301, 0302, 0303, 0305, సిరిసిల్ల, సిరిసిల్ల, 0103870710788447, వరంగల్, భవానీ నగర్-వరంగల్, 0133910820000451, దేవాయింపేట-వరంగల్, 0107410710133756, 3786, 3897, 3597, 3629, 3632, 0284, 0306, హన్మకొండ, 0107390810144032, 4058, 0367, 0371, హన్మకొండ బస్టాండ్, 0103860710148858, జె.పి.ఎన్. రోడ్డు, వరంగల్, 0107480810082641, కాజీపేట, 0112160810135842, 5854, నక్కలగుట్ట, 0107520750000341, 0343, 0345, 0349, 0351, 0354, నిట్ సుబేదారి, 0122010820000276, 0277, సుబేదారి వరంగల్, 0130540710080376, 0434, 0069, ఎస్.వి.ఎన్. రోడ్డు, వరంగల్, 0102970820000342, 0343,

పై వేలంలో పాల్గొనడానికి ఇష్టపడే వ్యక్తులు ఈ క్రింది వాటికి కట్టుబడి ఉండాలి: ఆసక్తి గల బిడ్డరు వేలం జరిగిన రోజున EFT/RTGS ద్వారా EMD (విఫలమైన బిడ్డరకు తిరిగి చెల్లించబడుతుంది)గా రూ. 10,000/- సమర్పించాలి. బిడ్డరు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యేవిధం కార్డు/పాన్ కార్డును తీసుకురావాలి. మరిన్ని వివరాలకు 9072607147 నంబర్‌ను సంప్రదించండి

అధీకృత అధికారి
మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

- ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ సస్పెన్షన్‌కు ఆదేశం
- రెవెన్యూ, హౌసింగ్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష

తప్పులు దొర్లితే ఉపేక్షించను



జగిత్యాల ప్రతినిధి,ఆంధ్రప్రభ: ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, అవినీతి, విధుల్లో అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఇకపై రెవెన్యూ, తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు, నిర్వహిస్తానని, తనిఖీల్లో తప్పులు దొర్లితే ఎవరినీ ఉపేక్షించబోనని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, హౌసింగ్ శాఖల అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాలుగు గంటల పాటు విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సమస్యలు, భూ రీ సర్వే, 22-ఏ కేసులు, భూ భారతి దరఖాస్తులు, అసైన్డ్ భూముల సమస్యలపై జిల్లాల వారీగా సమీక్షించారు.ఈరోజు సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన ఆదేశాలను నేటి నుంచే కార్యాలయాల్లో అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష కేవలం మొదటి సమావేశం మాత్రమేనని, ఇకపై ఆకస్మిక తనిఖీలు, నిరంతర పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

తహసీల్దార్ సస్పెన్షన్‌కు ఆదేశం..

విధుల్లో నిర్లక్ష్యం వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి పొంగులేటి ఆదేశించారు. మరికొంత మంది అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. అధికారులు పద్ధతి మార్చుకోవాలి.. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. అధికారులు తమకు కేటాయించిన హెడ్‌క్వార్టర్లలో నివాసం ఉంటున్నారా లేదా అనే అంశంపై నివేదిక తెప్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు రూ.లక్ష డిమాండ్ చేసినట్లు మహిళ ఫిర్యాదు చేసిన ఘటనపై సంబంధిత తహసీల్దార్‌కు ఛార్జ్ మెమో జారీ చేయాలని ఆదేశించారు. కలెక్టర్లకు సమాచారం ఇవ్వకుండానే ఆకస్మిక తనిఖీలకు వస్తానని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశం ప్రారంభం మాత్రమేనని.. ఇకపై కార్యాలయాల పని తీరు, అధికారుల విధి నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్ట్

- బీహార్ కేంద్రంగా రూ.3.5 కోట్ల సైబర్ మోసాలు
- దేశవ్యాప్తంగా 498 ఫిర్యాదులు



ఉమ్మడి ఆదిలాబాద్, ఆంధ్రప్రభబ్యూరో: నకిలీ వెబ్‌సైట్ ఏర్పాటు చేసుకుని సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఓ ముఠాను ఆదిలాబాద్ పోలీసులు పట్టుకున్నారు. బీహార్ కేంద్రంగా సైబర్ మోసాలతో బాధితులకు రూ. 3.5 కోట్ల మేర బురిడీ కొట్టించిన ఐదుగురు సూత్రధారులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ నేషనల్ ఫర్టిలైజర్స్ పేరుతో ఫ్రాంచైజీ ఇప్పిస్తామని నమ్మిస్తూ నకిలీ వెబ్‌సైట్ ఓపెన్ చేసి బీహార్ కేంద్రంగా అప్లికేషన్లు స్వీకరించి దేశవ్యాప్తంగా 498 సైబర్ నేరాలకు పాల్పడినట్టు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ నకిలీ ఫ్రాంచైజీ వెబ్‌సైట్‌కు ఆకర్షితుడైన ఆదిలాబాద్ జిల్లా బోరజ్ మండలం అకునూరు గణేష్ ఫర్టిలైజర్స్ ఫ్రాంచైజీ కోసం ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలను ఈ ముఠాకు చేరవేసినట్టు చెప్పారు. పథకం ప్రకారం లోన్ కూడా తామే సమకూరుస్తామని నమ్మించిన ముఠా బజాజ్ కంపెనీ రుణం కోసం అడ్వాన్స్‌గా గణేష్ నుండి రూ.3.85 లక్షలు యూపీఐ, నెఫ్ట్ ద్వారా డబ్బులు బదిలీ చేసుకున్నట్టు తెలిపారు. ఆ తర్వాత బాధితుల ఫోన్ కాల్స్, వాట్సాప్ మెసేజ్లకు స్పందించకుండా ఈసైబర్ ముఠా మోసం చేసినట్టు తేలడంతో బాధితుడు గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు వివరించారు. గణేష్ ఫిర్యాదు మేరకు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసు బృందం బీహార్ వెళ్లి ఐదుగురు నిందితులను గుర్తించి అరెస్టు చేశామన్నారు.

తెలంగాణలో ఈ సైబర్ ముఠాపై 100 ఫిర్యాదులు వచ్చినట్టు చెప్పారు.అరెస్ట్ అయిన బిహారీ నిందితులు అభిషేక్ కుమార్, అశుతోష్‌కుమార్, నిషు కుమార్, రీతిష్ కుమార్ లను రిమాండ్ కు తరలించామని తెలిపారు. నిందితుల ఖాతాల నుండి రూ.8 లక్షల జప్తు చేశామని వివరించారు. సమావేశంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ జి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

MANAPPURAM FINANCE LTD.
CIN : L65910KL1992PLC006623
Registered Office: W - 4/ 638A, Manappuram House, P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

వేలం నోటీసు

ప్రజలకు సాధారణంగా మరియు తనఖాపెట్టినవాళ్ళకు ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ కింద తెలియజేయబడి